

# బంధువులా-రాబందులు

సుందరమ్మ, ఇల్లంతా సర్దుకొని మేడమీద గది లోకి చేరుకుంది. గదిలో డబుల్ బెడ్, పైన సీలింగ్ ఫాన్, బీరువాలు, నిలువుటద్దం ఉన్నాయి. సుందరమ్మ నిలువుటద్దము ముందు కూర్చుని అద్దంలోపడ్డ తన ప్రతిబింబాన్ని చూసుకుంటు న్నది.

సుందరమ్మ నీరసంగా కనబడింది. సుందరమ్మకు ముప్పై ఐదు సంవత్సరాలుంటాయి. ముఖాన బొట్టు లేదు. మెడలో రెండుపేటల గొలుసుంది — మంగళ సూత్రాలు లేవు. చెవులకు వజ్రాల కమ్మలున్నాయి. తెల్లనిచీరా, రవిక ధరించి ఉంది.

సుందరమ్మ విషాదంగా తనను అద్దంలో చూచ్చ

కున్నాడు. పాపమ్మ గతించాక తేరుకున్నది. ఏడాది క్రిందట సుందరమ్మ భర్త పరమపదించాక్కువ్య పని పోయాడు. ఆనాడే ఆయన సంవత్సరీకాలు పూర్తి అయ్యాయి. బంధువులంతా కొంచెం ఉన్నారు. రేపులంతా వివాహోత్సవం అని తన భవిష్యత్తు నిర్ణయిస్తారు. ఆ పొక్కు రోజు జరిగిపోతే ఇక తన కేమీ భయం లేదు. ఈ రేపు అనే రోజు ఎలాగ ఉన్నదో తనకు ఉందా అని పోతలా పోతున్నది సుందరమ్మ.

సుందరమ్మకూ, పరమేశం గారికీ వివాహం అయి ఇరవై సంవత్సరాలౌతున్నది. కానీ, వారికి సంతానం లేదు. సంతానానికై వారు చెయ్యని వ్రతం లేదు. మొక్కని దేవుడు లేడు. కానీ, ఏ దేవునికి దయ రాలేదు. సుందరమ్మ కడుపు పండలేదు.

చివరిదశ్శగా ఒక స్వాములవారిని సేవించారు. ఆయన చెప్పిన నోములూ, వ్రతాలు చేశారు. ఏవో మూలికలు, ఆయుర్వేద మందులూ మింగారూ భార్యాభర్తలిద్దరూ. ఏమీ ఫలితం కనబడ లేదు.

రెండేళ్ళ క్రితం జరిగిన సంఘటనను తలుచుకుని నవ్వుగా నవ్వుకుంది సుందరమ్మ. ఇప్పుడు నవ్వువస్తోంది అప్పుడు తను కోపంతో మూర్ఛిల్లి పోయింది.

ఒకరోజున స్వాములవారు పిలిచి అన్నారు— "అమ్మాయీ! అన్ని వ్రతాలూ, నోములూ అయి పోయాయి. ఇంక మిగిలిందొక్కటే వ్రతం" అని. తను అడిగా— "ఏం వ్రతమండీ?"

"పూర్ణిమరోజున రాత్రులు ఈ ఆశ్రమంలో పూజ చేయాలి."

"అలాగే చేస్తాను" అన్నది తను.

తన భర్త కూడా సంతోషంగా ఒప్పుకున్నారు.

మొదటిరాత్రి పూజా ద్రవ్యాలు తీసుకుని తను స్వాములవారి ఆశ్రమం చేరింది. ఆశ్రమంలో ఒక గది తనకిచ్చారు. ఆ గదిలో చేరి పూజాద్రవ్యాలు అన్నీ సిద్ధం చేసుకుని స్వాములవారు చెప్పినట్లు పూజ చేస్తున్నది.

రాత్రి పదిగంటల ప్రాంతంలో స్వాములవారు వచ్చారు. తను వారిని గౌరవంగా ఆహ్వానించి ఆ సనం వేసింది.

స్వాముల వారు అన్నారు— "అమ్మాయీ! నిప్పును పుట్టించాలంటే ఎంత ఖర్చు అవుతుంది?"

స్వాములవారి ప్రశ్న అయోమయంగా తోచి, తను ఏం మాట్లాడలేదు. స్వాములవారు ప్రశ్నను కొన్నిగా విడమర్చి మళ్ళీ వేశారు. తను అన్నది— "పది పైసలు పెట్టి అగ్గిపెట్టె కొనుక్కుని, అందులో ఉన్న పుల్ల వెలిగిస్తే నిప్పు పుడుతుంది!"

"అవునా! అంటే, పదిపైసలతో, ఏదో సులువుగా నిప్పు పుట్టించవచ్చు గదా!"

"అవును" అన్నది తను ఆశ్చర్యంగా.

"మరి, అదే నిప్పును మంత్రశక్తి ద్వారా పుట్టించా లంటే ఎంత ఖర్చు—అదే! ఎంత శ్రమ అవు తుంది?"

తను ఆలోచనలో పడ్డది. స్వాములవారే అన్నారు.

"ఒక మంత్రసిద్ధుడైన గురువుదగ్గర, అగ్నికీల మంత్రం నేర్చుకోవాలి! ఆ మంత్రాన్ని పన్నెండు సంవత్సరాలు పఠించాలి, మంత్రసిద్ధిని పొందాలి! దానికి శాంతులు చేయాలి. తీరా సిద్ధి పొందాక అప్పుడు ఆ బీజాన్ని జపిస్తూ ఏకాగ్రతతో చేతిమీద దర్శిస్తే, అప్పుడు ఒక అగ్గిపుల్లతో ఎంతమంట వస్తుందో అంత మంట రావచ్చు!"

"అబ్బా! ఎంత శ్రమ"

"మరి ఇప్పుడు చెప్పు? నీవు కాఫీ పెట్టుకోవాలను కున్నావనుకో! అగ్గిపెట్టె కొనుక్కుంటావా? లేక పన్నెండు ఏళ్ళు మంత్రం పఠించి, ఆ మంత్రశక్తితో పొయ్యి రాజేసుకుంటావా?!"

తను నవ్వి అన్నది" అదేం ప్రశ్న, స్వామీ! అగ్గి పెట్టెతోనే పొయ్యి రాజేస్తాను?" తన మాటలు పూర్తి కాకముందే, స్వాములవారు హఠాత్తుగా తను కూర్చున్నచోటు నుండి లేచి, తన పైనబడి కౌగి లించుకుని ముద్దులు పెట్టబోయారు.

తను ఉత్తరపోయింది. "స్వామీ! స్వామీ! ఏమిటి అన్యాయం?" అని అడిగింది స్వాముల వారి నుండి తప్పించుకోడానికి ప్రయత్నిస్తూ. కానీ, స్వాముల వారు ఇంకా తీవ్రంగా, తనను ఆక్రమించుకోడానికి ప్రయ త్నిస్తున్నాడు. ఆఖరుకు ఆయన్ను ఒక్క తోపుతోసి


బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో

ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ____________
విలాసము ____________
____________ PIN ____________




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్ — బెంగుళూరు



"వనిత" బ్యూటీ సెలూన్ బొంబాయికి
చెందిన శ్రీమతి డి. కాంట్రాక్టర్
ఒక గణుతికెక్కిన హెయిర్ డిజైనర్.
ఆమె ఇలా అంటున్నారు:


"ప్రతి స్త్రీకి, ఆమె
వ్యక్తిత్వంతోపాటు
ఆమె జుత్తు కూడా
వేరుగా వుంటుంది.
ఇహ, ఏరకపు జుత్తుకు
ఏ రకపు గ్లీమ్ షాంపూ
కావాలో నాకు తెలుసు."



ప్రతి గ్లీమ్ షాంపూ దానిలోని ప్రత్యేక పదార్థాల మూలంగానూ, పుష్కలమైన నురగమూలంగానూ పూర్తి ఫలితాలను ఇస్తుంది. మీ జుత్తు ఏ రకానికి చెందినది అయినా, గ్లీమ్ మూలంగా దానికో కొత్త అందం సమకూడుతుంది. దాని ఫ్రెంచి సుగంధం మిమ్మల్ని అంటి పెట్టుకునే వుంటుంది—ఎంతో హాయిగా కూడా.

| గ్లీమ్ రెగ్యులర్ | గ్లీమ్ ఎగ్ | గ్లీమ్ టానిక్ |
|---|---|---|

గ్లీమ్ షాంపూ ప్రఖ్యాత హెయిర్ డ్రెసర్ల మెప్పు పొందినది.



Geoffrey Manners & Co. Ltd.

తను అన్నది.

"స్వామీ! తను కిది న్యాయమా?"

"పిచ్చిపిల్లా! పద్దెనిమిదేండ్లుగా నీ కడుపు ఫలించలేదు. ఇప్పుడిక సాధ్యమా? ఏం తప్పు లేదు. వెనుక మహర్షులు ఇలాగే వంశాలు నిలిపారు."

"స్వామీ! స్వామీ! . . . . ."

"నీవేం దిగులుపడకు! మీ బజార్లోనే రుక్మిణమ్మ ఉంది చూశావా? ఆమె వ్రతాలూ, నోములూ నోచి, ఆఖరుకు మన దయవల్లనే సంతానవతి అయింది."

తన రుక్మిణమ్మ కొడుకును జ్ఞాపకం తెచ్చుకుంది. వాడు, రెండేళ్ళవయస్సుతో, పచ్చగా గుమ్మడి పండులాగా, బూరెలాంటి బుగ్గలు వేసుకుని, తను ఎత్తుకున్నప్పుడు, తన మెడ కౌగిలించుకుని, తన ముక్కుని నోట్లోపెట్టుకుంటే తన అణువణువు పులకరించేది. చిన్ని వెధవ! ఎంత అందంగా ఉంటాడు? అయితే, వాడు స్వాములవారి ప్రసాదం అన్నమాట!

ఒక్క క్షణం తన మనస్సు ఊగిసలాడింది. రెండు క్షణాలు కండ్లు మూసుకుంటే? . . . ఛీ ఛీ తను వారికి ద్రోహం చేయలేదు. తనను వారు వివాహం చేసుకున్నప్పుడు , వారు బహు పేదవారు. వారనే వారు—"సుందరీ! నిన్ను బంగారు ఊయలలో ఊపుతాను. లక్షాధికారిణిని చేస్తాను" అంటూ ఉండే వారు. దానికి తగ్గట్టుగా శ్రమించి, కాంట్రాక్టు పనులు తీసుకుని, ఎండనకా, వాననకా తిరిగి, లక్షలు సంపాదించి తనపేరున పెట్టారు. అటువంటి వారికి ద్రోహం చెయ్యగూడదు అన్న భావం మెరిసి, తను స్వాములవార్ని దూరంగా త్రోసి అన్నది.

"స్వామీ! వారికి నేను ద్రోహం చెయ్యలేను! మీ దగ్గర మంత్రతంత్రాలుంటే వాటితో సుమ్మళ్ళి సంతాన సంతానం చేయండి. కాకుంటే లేదు."

"అమ్మాయీ! అజ్ఞానంలో పడకు . . గోలితో పొయ్యడానికి గొడ్డలి ఎందుకు?"

"నాకు గొడ్డలే కావాలి?"

"అది మన దగ్గర లేదు."

"దుర్మార్గుడా!" అన్నది తను,

వెంటనే స్వాములవారు, తన రెండుకాళ్ళూ పట్టుకున్నాడు. "సుందరమ్మా! పదే! పోనీయ్! ఈ సంగతి ఎక్కడ పొక్కనీయవ్వు" అని తనను వేడుకున్నాడు.

తను జుమన్నుగా ఇంటికెళ్ళిపోయింది. సన్నగా నవ్వుకున్నది సుందరమ్మ. అద్దం ముందు సామాన్లు సర్దుతుంటే ఒక కవరు కనిపించింది. అది సాయంకాలం వచ్చింది. ఎదురింటి ప్లీడరు, గోపాల్ దగ్గిర నుండి.

గోపాల్ ఒక, ప్రాక్టీసులేని ప్లీడర్. అతనికి ఎనిమిది మంది సంతానం. కాపురం సరిగా జరుగక ఇబ్బంది పడుతుంటాడు. సుందరమ్మ భర్తపోకముందు అతడు కుటుంబ స్నేహితుడు నరసింహయ్య చనిపోయాక, ఆరునెలలు టైం ఇచ్చి, సుందరితో ప్రేమ, వ్యవహారం మొదలెట్టాడు. రోజూ ఇంటికొచ్చి రకరకాలుగా ప్రాధేయపడేవాడు సుందరమ్మను తనను ప్రేమించమని. రహస్యంగా వివాహం గూడా చేసుకుంటానన్నాడు.

సుందరమ్మ, కవరును చింపి, అందులోని కాగితాన్ని తీసి చదువుకున్నది.

**వలపులు పండించుకునే వయసులో పుండీ పరిస్థితులు అనుకూలంగా లేనపుడు నిగ్రహం పాటించడం ప్రతి స్త్రీకి సహజం. ఏ మాత్రం అవకాశం దొరికినా, అవినీతికి పాల్పడడం మగవాడికి సహజం!**

"నా ప్రియమైన సుందరీ!

ఇప్పటికి ఆరునెలలుగా, నీ ప్రేమను అర్థిస్తున్నాను. కానీ, నీవు ఆమోదించడం లేదు. మనం ఇద్దరం ప్రేమించుకుందాం. మనకు కలిగే సంతానం వల్ల నీ కుటుంబాన్ని నిలుపుకో. కర్మాంతరాలకు వచ్చిన మీ నాయన, బావగారూ, నీ మరిది నిన్ను ఉన్నట్లో మిగించాలని చూస్తున్నారు. మీ నాన్న నీకు దత్తు చేసి, నీ ఆస్తి అంతాకాజేయాలని ప్లాన్‌లో ఉన్నాడు. ఆయనను ఎదిరించు.

నా వల్ల నీకు కలిగే సంతానం, దత్తుడి కంటే గూడా మంచిది. మన ధర్మ శాస్త్రాల్లో చెప్పారు—పుత్రులు మూడు రకాలుట. ఒకటి ఔరసుడు, అంటే ఒక భార్యాభర్తకు జన్మించిన వాడు. రెండు క్షేత్రజుడు— అంటే ఒకని భార్యకుమరొక పురుషునివల్ల జన్మించినవాడు. మూడు దత్తుడు—భార్యాభర్తలు ఇరువురికి గాకుండా ఇంకొకరికి పుట్టినవాడిని దత్తు తీసుకుని పుత్రుడిగా భావించడం. కనుక ఔరసుడుంటే ఉత్తమం. క్షేత్రజుడు అయితే మధ్యమం. దత్తుడు అయితే నీచం. కనుక నా ప్రేమను స్వీకరించి మనకు పుట్టే బిడ్డనే మీ కుటుంబానికి ఆధారువుగా అనుకోవడంవల్ల ఇవాపదలున్నాయి. దత్తు తీసుకుంటే, మీ నాన్న ఆధిపత్యంలోకి పోతావు. ఏ రక్తస్పర్శలేనివాడు నిన్ను తల్లిగా భావించలేడు. కనుక నా మాటవిను.

నీకై ఆశతో ఎదురుచూచే

—గోపాల్."

నవ్వుగా నవ్వుకుంది సుందరమ్మ! ఎలాగైనా లాయర్ కదూ! తెలివైనవాడు. కానీ గోపాల్ బహు కుటుంబి. ఆయన భార్యకు ద్రోహం చెయ్యడం నచ్చలేదు తనకు. గోపాల్ అన్నా, ఆయన భావాలన్నా గౌరవం ఉన్నది తనకు.

ఆ ఉత్తరాన్ని మడిచి కవర్లోపెట్టి, డ్రాయర్‌లో వేసింది. బద్ధకంగా ఒక్కసారి ఒళ్ళు విరుచుకుని, ఎదురుగా ఉన్న భర్త ఫోటోతీసుకుని అన్నది—"ఏమండీ! మీరూ అన్నారు! వంశ నిలవవే, సుందరీ, అని — అలాగే నందీ! మీ వంశం నిలుపుతాను! మీ ప్రేమ, మీ అనురాగం ఈ జన్మలో మర్చిపోలేనండీ!"

సుందరమ్మ కండ్లలో అశ్రువులు నిండాయి. మెల్లగా కండ్లు మడుచుకుని మంచం మీదకు చేరింది సుందరమ్మ.

సుందరమ్మ నిద్రపోవడానికి ప్రయత్నించింది. ఊహూ! నిద్ర దరిచేరే ప్రయత్నం చేయలేదు. రేపు అనేరోజు ఎలా జరిగిపోతుందో, భగవంతుడా, అని ఆమె మనస్సంతా ఆందోళనంగా ఉన్నది.

**చివుకుల పురుషోత్తం**

వారవాకిలిగా వేసిన, తలుపు నెట్టుకుని ఒక వ్యక్తి లోపలికి వచ్చాడు. ఆ వ్యక్తినిచూచి ఉలిక్కిపడి లేచి, మంచంమీద కూర్చుని, ఆశ్చర్యంగా "బావా!" అన్నది సుందరమ్మ.

"ఇష్! మెల్లగా మాట్లాడు!" అంటూ సుందరమ్మ అక్క భర్త సదాశివరావు మెల్లగా వచ్చి సుందరమ్మ మంచంమీద కూర్చున్నాడు.

"బావా! . . . ఇంత రాత్రప్పుడు . . "

"ఏం ఆశ్చర్యపోకు! సుందరీ! నీవంటే నాకు ఎంత ప్రేమో తెలుసా? మీ అక్కను చూడకముందు నిన్నుచూచి ఉంటే—"

"పోనీ బావా! ఇరవైఏండ్ల క్రిందటి సంగతి!"

"ఎలా పోనియ్యను? ఆనాటినుండి నీ పువా మనస్సులోనే ఉన్నావు. నీకు వచ్చిన కష్టానికి ఎంత విచారించానో తెలుసా? మీ నాయన నీకు ఏదో దత్తుగిత్తు అని నీ ఆస్తిని కాజేయాలని చూస్తున్నాడు. కనుక నా మాట విను. ఆ దత్తేదో మా వాణ్ణే చేసుకో. హాయిగా మా ఇంట్లో ఉండవచ్చు. మీ అక్క రోగిష్టిది గదా! మనం ఇద్దరం చిలకాగోరింకల్లా ఉండచ్చు."

"బావా! . . అక్క మనను! . . "

"నీవేం దిగులుపడకు! మీ అక్కకూడా ఒప్పుకుంది!" అంటూ సదాశివరావు వెనక్కు వెనక్కు జరుగుతున్న సుందరమ్మకు దగ్గరగా జరిగి కౌగిలించుకున్నాడు.

సుందరమ్మ సదాశివరావును బలంగా త్రోసి పారేసింది. సదాశివరావు తిక్కచచ్చి లేచి నిల్చున్నాడు. ఆశగా సుందరమ్మ వంక చూస్తూ. సుందరమ్మ అన్నది—"బావా! వెళ్ళిపో! రేపు నా నిర్ణయం తెలియచేస్తాను."

వెంటనే సదాశివరావు ముఖం వెలిగిపోయింది.

"అయితే వెళ్ళిపోనా?"

"వెళ్ళు!"

"కాని జాగ్రత్త . . మీ నాయన . . "

"నాకు తెలుసులే! నీవు, వెళ్ళు బావా! కింద అంతా బంధువులున్నారు. అందరికి తెలిస్తే ప్రమాదం!"

సదాశివరావు "అపునపును" అనుకుంటూ మెల్లగా వెళ్ళిపోయాడు.

అయితే బావ కూడా తనమీద కన్నేసి ఉంచాడన్న మాట! అనుకున్నది సుందరి. అలా కొంతసేపు ఆలోచించుకుని పడుకుని ఉంటే మళ్ళీ తలుపు చప్పుడైంది. సుందరమ్మ ఆశ్చర్యంగా మళ్ళీ తలుపు వంక చూసింది.

తలుపు తీసుకుని సుందరమ్మ మరిది, అంటే నరసింహయ్య తమ్ముడు రాజారావు లోపలికొచ్చి మెల్లగా తలుపువేశాడు.

"మరిదిగారూ!"


"మెల్లగా మాట్లాడండి."

మంటపమ్మ నెమ్మదిగా అంది. "సరిదిగారూ! ఇంత అన్యాయమా? .."

"అవును! తెల్లవారితే మీ నాయన నిన్ను మసి పూసి మారేడుకాయచేసి, దత్తతయిచ్చేసి, నీ ఆస్తి అంతా కాజేయాలనుకుంటున్నాడు. అది అన్యాయం. ఈ ఆస్తి అంతా నా అన్నయ్యది. ఒకవేళ దత్తత తీసుకోవాలంటే నా అబ్బాయిని దత్తు తీసుకో. నా వాడికి ఆస్తి చెందితే అన్నయ్య ఆత్మ సంతోషిస్తుంది."

"సరిదిగారూ! ఏమిటి? అంతా నేను చావు బ్రతుకులతో ఉన్నట్లు మాట్లాడుతారు? మీరంతా ఆ ఆస్తి విషయం ఎందుకింత బాధపడిపోతారు? నా వయస్సు ఇంకా ముప్పై అయిందే! కొన్నాళ్ళయ్యాక .. దుఃఖం తగ్గాక ... మళ్ళీ ... పెండ్లి చేసుకుంటాను."

"ఛీ! ఛీ! మళ్ళీ పెళ్ళి చేసుకుంటావా? ఇంటా ఇలాంటి పనులు లేవు .. పాప! ఒక రేపుపోదాం ... నా ఇంటికి రా! నా దత్తు తీసుకో ... అంతా వదిలే ఆ పైన ... మనం ... ఇద్దరం చేసు గోరింకల్లా ఉండవచ్చు .."



"మరిదిగారూ! మీరు అన్యాయంగా మాట్లాడు తున్నారు! వదిన అంటే తల్లి లాగా చూడాలని అంటారు!"

"ఏమిటి ఆ మాట? .. దేవర న్యాయం ఒకటి ఉంది తెలుసా?"

"దేవర న్యాయమా?!"

"అవును! ఆ న్యాయం ప్రకారం, అన్నదమ్ములు చనిపోతే, వారి భార్యలను బ్రతికి ఉన్న సోదరుడు ఏలుకోవచ్చు."

సుందరమ్మ నిర్ఘాంతపోయింది. భర్త చనిపోయిన సంవత్సరం నుండీ, తను, ఈ భారతదేశం వదిలి మరేదో పరాయిదేశం పోయినట్లుంది. భర్త బ్రతికి ఉన్నంత కాలం అంతా ఒకరకం మాటలు చెప్పారు. ఆయన పోయాక, పాతికమంది మగవాళ్ళు తారసపడి తనకు విచిత్రమైన మాటలు చెబుతూ, తనను, తన ఆస్తినీ పొందాలనుకొంటూ, ఏవో నీతులు.

ధర్మాలూ చెబుతున్నారు. కానీ, స్త్రీకి భర్త పోతే మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చని చెప్పినవాడు, అలాంటి చట్టం ఒకటి ఉందనిగానీ, స్త్రీకి ఆస్తి హక్కులున్నాయి అని చెప్పిన వాడుగానీ తగలలేదు.

సుందరమ్మ ఇలా ఆలోచించుకుంటుండగా, రాజా రావు సుందరమ్మ వెనక్కి ఆప్యాయంగా వచ్చింది. మెల్లగా ఆమె ప్రక్కన చేరి సుందరమ్మ భుజంపైన చెయ్యి వేశాడు.

సుందరమ్మ, రాజారావు చేతిని విసురుగా తోసివేసి మెల్లగా మంచం మీదనుండి లేచి, "మరిదిగారూ! రేపు నా నిర్ణయం తెలియచేస్తాను. ఇప్పటికి వెళ్ళి పొండి! క్రింద బంధువులంతా ఉన్నారు గదా!" అన్నది.

రాజారావు లేచి "సరే! ఆలోచించుకో నువ్వు! నా అన్న భార్యవు. నీ ఆస్తి మా కుటుంబంలోకే రావాలి. మరిచి పోకు" అంటూ వెళ్ళిపోయాడు.

సుందరమ్మ ప్రొద్దుపోయేవరకు ఆలోచిస్తూ ఉండి పోయింది.

మరునాటి రోజున పన్నెండు గంటలకు బంధువు లంతా సుందరి గదిలో సమావేశం అయ్యారు.

స్వాములవారూ, లాయరు గోపాల్, సుందరమ్మ చిన్నక్క భర్త సదాశివరావు, సుందరమ్మ మరిది రాజా రావు, సుందరమ్మ తల్లి యశోదమ్మ, సుందరమ్మ తండ్రి గోవిందయ్య కూర్చుని ఉన్నారు. సుందరమ్మ వంటిల్లు సర్దుతూ ఉన్నది.

గోవిందయ్య కంఠం సవరించుకుని ఒక మూలన అలవాటుగా ప్రక్కగా కూర్చున్న సుందరమ్మతో ఆప్యాయంగా అన్నాడు.

"రావమ్మా! సుందరమ్మా! ఇలా దగ్గరగా వచ్చి కూర్చో."

"ఇక్కడే కూర్చుంటాలే, నాన్నా!" అన్నది సుందరమ్మ ఒకసారి అలవాటుగా తడిసి.

"సుందరమ్మా! ఇంత చిన్న వయస్సులో నీకు వచ్చిన కష్టానికి ఎంత దిగులు పడ్డానో నీకు తెలియదు, తల్లీ! మగదిక్కులేనిదానవు గదా! మీ అమ్మలాగా బయట పడలేక పోయాను. పాపం! నరసింహయ్య చచ్చి ఏలోకాన ఉన్నాడో, వాడికి నీవంటే ప్రాణం. ఆ వినయం, ఆ వేడుక, ఆ అణకువ! ఛీ!.... ఏం లాభం! భగవంతుడు మంచివాళ్ళనే తీసుకుపోతాడు!....ఊం సరే! ఇక అసలు మూలాల వంశం నిలవడమే కావలసింది...సుందరమ్మా! మాడు...నీ అన్నయ్య కొడుకు, మా ఉన్నాడు. పిల్లి కూతురుంది. నా పిల్ల కూతురుని నీవు పెంచుకో. ఆ పిల్లకు పెళ్ళి చేద్దాం. ఇద్దరూ నీ దగ్గర ఉంటారు. అసలు నీకిప్పుడు తోడుగా ఉండటం ఎందుకు? అందరూ కలిసి మా ఇంట్లోనే ఉందాం" అన్నాడు గోవిందయ్య.

సుందరమ్మకు కడుపులో భగ భగ మండింది. తన పిల్లి కూతురంటే తన చిన్నాయన, గోవిందయ్య తమ్ముడి భార్య! నిస్సంతుగా గోవిందయ్య తమ్ముడు చచ్చిపోతే ఆయన భార్యను తెచ్చి తన సంరక్షణలో పెట్టుకొని ఆమె ఆస్తినంతా చేజిక్కించుకున్నాడు తన తండ్రి గోవిందయ్య. ఇప్పుడా పిల్ల కూతుర్ని, తన మనుమరాల్ని ఏకంగా తనకు పెంపకం అంటూ తన ఆస్తి కాజేయాలని అనుకుంటున్నాడు. ఇంత వయస్సులో ఇదేం యావ? అని ఆశ్చర్యపడి సుందరమ్మ అన్నది—

"స్వాముల వారి అభిప్రాయం ఏమిటో?"


స్వాముల వారు గోవిందయ్యను ప్రశ్నించారు, "గోవిందయ్యా! ఇదేం పెంపకం? నీ మనుమడు వంశ రక్షకుడు అవుతాడు. ఇక నీ మనుమరాలు సంగతి.... ఆడపిల్ల! ఆడపిల్ల వల్ల వంశం నిలుస్తుందా?"

"ఎందుకు నిలవదు? ఆడపిల్ల పనికిరాదా? ఈ రోజుల్లో ఆడ మగా అంతా ఒకటే గదా?!" అంటూ తన ఆధునికత్వం వెలిగబోశాడు గోవిందయ్య.

స్వాముల వారు అందుకున్నారు. "ఊహూ అది కాదం లేదు. నరసింహయ్య వంశాన్ని నిలపడానికి వారిద్దరూ పనికిరారు."

"వారిద్దరూ పనికిరాకపోతే వారికి పుట్టే బిడ్డ పనికి రాడా?!"

ఇంతలో సదాశివరావు అందుకున్నాడు—"చిన్నపిల్ల వాడు కావాలంటే నా కొడుకున్నాడు. వాడిని దత్తు ఇస్తే సుందరమ్మ చిన్నపిల్లవాడిని పెంచుకున్నట్లుం



దూరం నుంచి...

ఫోటో— ఎస్. విశ్వనాథ్, బెంగుళూరు—30

టుంది."

ఆ మాట వింటూనే రాజారావు కోపంగా అన్నాడు. "సుందరమ్మ నా అన్న భార్య. నా అన్న వంశం నిలవడానికి నా బిడ్డ సరిపోతాడు. అసలు ఆడవాళ్ళకు ఆస్తి హక్కులిచ్చి మన ఆచారాలు పాడు చేశారు. లేకుంటే ఈ ఆస్తికంతా వారసులం మేమే గదా!"

లాయర్ గోపాల్ సదాశివరావును, రాజారావును సమాధానపరచి, ఆఖరుకు అన్నాడు— "చూడండి! సుందరమ్మకు గట్టిగా ముప్పై అయిదేళ్ళు లేవు. ఎందుకు అప్పుడే ఆమెకు దత్తూ, గిత్తూ. భర్త పోయిన దుఃఖం నయిసి పోనీండి... ఆ తరువాత... ఒక అనుభవజ్ఞుణ్ణి ఆస్తిపాస్తులు సమర్థించగల నేర్పు గలవాణ్ణి...పెండ్లి..."

"గోపాల్ గారూ!" గర్జించాడు గోవిందయ్య.

"ఇటువంటి బుద్ధి తక్కువ పనులు ఇంటా వంటా లేవు. ఇదా మీ బోడి సలహా?!"

గోపాల్ కిక్కురుమనకుండా తలవంచుకున్నాడు. స్వాములవారు అన్నాడు—'చూడండి! ఇవన్నీ వ్యర్థపు ఆలోచనలు. అమ్మాయిని హాయిగా ఆశ్రమంలో చేర్పించండి. ఆమె ఆస్తిని రెండుభాగాలుగా చేసి, ఒకభాగం బంధువుల కిస్తుంది. రెండోభాగాన్ని ఆశ్రమానికి ఇస్తుంది. ఏదో శేష జీవితం రామకృష్ణా అను కుంటూ గడుపుకుంటుంది. ఆశ్రమంలో చేరితే ఇహపరాలు దక్కుతాయి." ఇహం అనేప్పుడు స్వాముల వారు భావ గర్భితంగా సుందరమ్మ వంక చూచాడు.

మిగతా బంధువర్గం అంతా స్వాముల వారితో తగు లాడారు. మొత్తానికి ఎవరికి వారు సుందరమ్మ భవిష్యత్తును వారికి తోచినట్లుగా తీర్చిదిద్దాలని తగులాడు కుంటున్నారు.

ఇంతలో సుందరమ్మ భళ్ళున వాంతి చేసుకుంది. అంతా ఆందోళనంగా సుందరమ్మ వంక చూశారు.

సుందరమ్మ తల్లి చివాలున సుందరమ్మ దగ్గరకు వెళ్ళి చెవులు రెండూ మూసి—"అయ్యో! నా తల్లీ! ఈ మూడ్రోజులనుండి తిండి వేళకు తినక ప్రాణం మీదికి తెచ్చుకున్నావటే?" అంటూ ఏడుస్తుంది.

లాయర్ గోపాల్ డాక్టర్ దగ్గర కెళ్తానని లేచాడు.

సుందరమ్మ తల్లి ఇచ్చిన నీళ్ళతో వాకిట్లో కెళ్ళి ముఖం కడుక్కుంది. వాంతి అయినచోట సుందరమ్మ తల్లి శుభ్రం చేస్తున్నది.

"లాయరుగారూ! డాక్టర్ అవుసరం లేదు."

"అందేంటి అలాగంటారు!"

"ఏమ్మా! డాక్టర్‌ను పిలిపిస్తే మంచిది గదూ!" అన్నాడు గోవిందయ్య.

"అవసరం లేదు, నాన్నా. ఇలా జరగడం సహజమే!... నాకు . . . .నాలుగో నెల . . .కడుపు! . . ."

"సుందరమ్మా!" గర్జించాడు గోవిందయ్య.

సుందరమ్మ మాటపలుకూ లేకుండా అలమారును ఆనుకుంటూ కూర్చున్నది.

ఉగ్రుడై గోవిందయ్య చివాలునలేచి వంటింట్లోకెళ్ళి నలుమూలలా చూచి ఒక గొడ్డలిని అనుకునివచ్చి, "చెప్పు! ఎవరు నీ పాపానికి కర్తలు?" అని ఉరిమాడు. సుందరమ్మ సమాధానం చెప్ప లేదు.

గోవిందయ్య ఆకలిగొన్న బెబ్బులిలా లాయర్ గోపాల్ వంక చూచాడు—మువ్వేనా— అన్నట్లు.

లాయర్ గోపాల్ "రామ! రామ!" అంటూ తల తిప్పాడు— తను కాదన్నట్లు.

గోవిందయ్య సదాశివరావు వంక చూచాడు.

"శివ! శివ!" అన్నాడు సదాశివరావు.

"హరి! హరి!" అన్నాడు రాజారావు.

"నారాయణ! నారాయణ!" అన్నాడు స్వామీజీ.

గోవిందయ్య ఇలా అందరి వంకచూచి, వారు కాదని నిర్ణయించుకుని మరో మారు గర్జిస్తూ, సుందరమ్మ వంక ఎత్తి గొడ్డలి పట్టుకుని వెళ్తూ—"చెప్పవే? ఎవడువాడు? వాణ్ణి నరికి పోగులు పెడతాను!" అన్నాడు.

గోవిందయ్య నాలుగడుగుల దూరంలోకి రాగానే సుందరమ్మ చివాలున అలమారా తలుపుతెరచి, అందులోనుండి పెద్ద కత్తిపీటను ఒకదాన్ని తీసుకుని ఎత్తుకుని నిలబడి ఉన్నది.

"నాన్నా! ఆగు. నా భర్త ఆజ్ఞ ప్రకారం, వారి కుటుంబాన్ని నిలబెట్ట దలచుకున్నాను. నీవు నాకు దత్తు అంటూచేసి, నా ఆస్తిని దక్కించుకుని, మీ పంచన పడేసుకుని చాకిరీ చేయించదల్చుకున్నావు. ఇక్కడ చేరిన పెద్ద మనుష్యులంతా నా శీలాన్ని, నా ఆస్తిని కోరారు. వారి కుటుంబాన్ని నిలపడానికి అర్హత గలిగిన ఏ ఒక్కడు తారసపడ్డా పెండ్లి చేసుకుని ఉండేదాన్ని. కాని వివాహం చేసుకోడానికి ఎవరూ ముందుకు రాలేదు."

## రచయితలకు విజ్ఞప్తి

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం పరిశీలనకు మా కార్యాలయానికి కథలు, వ్యాసాలు, చిత్రలేఖనాలు, ఫోటోలు మున్నగునవి వస్తూంటాయి.

ప్రచురణకు అంగీకరించే పక్షంలో వాటిని ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో కాని, ఆంధ్రప్రభ దిన పత్రిక ఆదివారం అనుబంధం 'విజ్ఞాన వేదిక'లో కాని ప్రచురించే హక్కు మాకు కలదని గమనించవలసినదని రచయితలకు, రచయిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఏ పత్రికలో ప్రచురించినా వాటికి లభించే పారితోషికంలో మార్పు ఉండదు.

ఎడిటర్

"వెధవముండకు నీకు పెండ్లి కావలసి వచ్చిందటే? అంత మరీ కండకావరం అయితే నీకు ఎవర్నో ఒకణ్ణి చూపించిచూచీ చూడకుండా ఉండే వాణ్ణిగా మరి."

సుందరమ్మ అసహ్యంగా తండ్రి వంక చూచింది.

"అలా చూచుకోదలుచుకుంటే నీ సహాయం నాకవసరం లేదు."

"ఇంతకీ వాడెవడో చెప్పు? వాణ్ణి నరికి ముక్కలు చేసి పారేస్తాను."

"వా రెవరో నాకూ తెలియదు! ఉత్తర హిందూస్థాన్ వాసి అట! మద్రాసులో కృత్రిమ గర్భోత్పత్తి చికిత్స చేయించుకున్నాను. ఇంజక్షన్ చేయించుకున్నాను. గర్భం కలిగింది. నీకంత కోపం అయితే ఉత్తర హిందూ దేశం వెళ్ళు. అందర్నీ చంపిరా! నాజోలికొస్తావంటే మర్యాద దక్కదు!" అన్నది తీవ్రంగా ఉద్వేగపూరితమైన లను వదులుతూ కత్తిపీట పైకి ఎత్తిపట్టుకునే.

రెండు క్షణాలు గోవిందయ్య గొడ్డలి ఎత్తి పట్టుకునే సుందరమ్మ వంక కఠోరంగా చూచాడు. సుందరమ్మ చలించని దృష్టితో తండ్రివంక చూస్తూ కత్తిపీట ఎత్తి పట్టుకునే ఉంది.

"ఛీ! దరిద్రం ముండా! వంశాన చెడబుట్టావ్!" అంటూ గొడ్డలికింద పారేసి, "పదవే! ఇంటి కెళ్దాం!" అని భార్యను హూంకరించాడు. ఆమె సూట్‌కేసు తీసుకుంది. ఇద్దరూ సుందరమ్మను తిడుతూ వాకిట్లో కెళ్ళారు.

"అమ్మాయ్! నీవు చేసిన పని మన సంస్కృతికి వ్యతిరేకం! ఏమిటో? కలికాలం!" అంటూ లేచి వెళ్ళి పోయాడు స్వామీజీ.

"సుందరమ్మా! నీవు వాడెవడో చెప్పవే, వాడు నా అన్నకు కొడుకౌతాడా? నీవు చేసింది పవిత్రమైన పని? నీ భర్త తమ్ముడిని అయిన నన్ను అన్యాయం చేశావు!" అనుకుంటూ రాజారావు తన పెట్టె పట్టుకుని వెళ్ళి పోయాడు.

"సుందరీ! నీవు చేసిన పని మంచిది కాదు!" అను కుంటూ సదాశివరావు వెళ్ళిపోయాడు.

"సుందరమ్మా! ఇదేమిటి ఇలా చేశావు?"

"తప్పేమిటి లాయరుగారూ? మాకు ఎలాగా వారసుడు లేడు. దత్తుడు విషం అంటివి! మరి ఇప్పుడు క్షేత్రజుడు మా కుటుంబం నిలుపడా?"

"సుందరమ్మా! తెలివిగలదానవు! ఈ పనే! నీకెప్పుడే సహాయం కావలసినా నన్ను పిలు. కావలసిన సహాయం చేసి పెడతాను!"

"అలాగే నండి!" లాయర్ గోపాల్ వెళ్ళి పోయాడు.

అందరూ వెళ్ళి పోయాక, కత్తిపీటను కిందపడేసి, నీరసంగా టేబిల్ దగ్గరికెళ్ళి అక్కడ ఒక కుర్చీలో కూర్చుంది. ఎదురుగా టేబిల్ మీద నరసింహయ్య ఫోటోను చేతుల్లో తడిమి—"ఏమండీ! నేను చేసిన పని తప్పంటారా? మీమీద నాకు ప్రేమ ఇంకా తగ్గ లేదండీ! ఈ రాబందుల చేతుల్లో పడకుండా మీ కుటుంబం నిలబెడదా మనుకున్నానండీ? నేను తప్పు చేశానంటారా?" అన్నది కన్నీరు కారగా సుందరమ్మ.

నరసింహయ్య ఫోటోలోనుండి నవ్వినట్లు తోచింది సుందరమ్మకు. సంతోషంగా కళ్ళు తుడుచుకున్నది సుందరమ్మ.

*